కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
శనివారం 19 అక్టోబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# పని లేని కుళాయిలు లేని పోని రోగాలు

- స్వచ్ఛదనంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి: లంకా కొండయ్య

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** రోగం వచ్చినాక బాధపడే కంటే ఆ రోగం రాకుండా చూసుకొనుట మేలు అని ఎందరో పెద్దలు మేధావులు చెపుతుంటారు. ఆరోగ్యమే మహాభాగ్యం, మన చేతుల్లోనే మన ఆరోగ్యం ఇవి ఆరోగ్య సమాజం కోసం ప్రతి ఒక్కరు నొక్కి చెప్పే మాటలు. కానీ కొంతమంది ప్రజలు తమ ఇంటి పరిసరాలపై దృష్టి పెట్టరు. ఎందుకంటే నా ఇల్లు కాదు, ప్రక్కవారి ఇల్లు అంటారు. ప్రక్కన ఉన్న ఇంటి వారి పరిసరాలు శుభ్రంగా లేక పోయిన దోమలు పెరిగి ఆ బజారులో వున్న వారిని ముందు కుట్టి రక్తం పీలుస్తాయి. వాటి ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, పైలేరియా మొదలగు జబ్బులు ఈ సీజన్‌లో దాడి చేస్తాయి అంటారు ప్రముఖ సామాజిక సేవకులు ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాలు మేరకు పిహెచ్సి పరిధిలో ప్రతి శుక్రవారం మంగళవారం డ్రైడే కార్యక్రమం చేపడుతున్న క్రమంలో ఫీల్డ్ లెవల్లో పారా మెడికల్ సిబ్బంది ఇంటింటికి తిరుగుతున్నప్పుడు కొంతమంది ఇండ్లల్లో వాడని పాత గాబులు దర్శనం ఇస్తూ ఉంటాయి. ఎందుకంటే వర్షా కాలం ఈ రోజు నీళ్లు వంచి వదిలి పెడితే మరల వర్షం నీరు చేరి క్రిమి కిటకాలు పెరిగి మనకు రోగాలు వ్యాపించటానికి ఆస్కారం ఉన్నది. కనుక ఇల్లు విడిచి వలస వెళ్లే వారు ఎడ్ల కొట్టంలో ఉన్న పెద్ద కుడితి గాబు ఉపయోగం లేకపోతే బోర్లించటం మంచిది. గ్రామీణ పట్టణ ప్రాంతంలో ఇలా ఫీల్డ్ సిబ్బందికి కనిపించడం మేము వారిని చైతన్య పరుస్తూ సంపూర్ణ ఆరోగ్య అవగాహన చేస్తున్నాం. ఇలాంటి సిమెంట్ గాబులు ఎవరి ఇంటిలో ఉన్నా జిపి, ఆరోగ్య సిబ్బంది, ఐకేపీ అంగన్వాడీ సిబ్బంది వచ్చినప్పుడు ప్రజలు సహకరించి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛధనం – పచ్చధనం కార్యక్రమంనకు ప్రతి ఒక్కరు సహకరించి ఆరోగ్య సమాజం కోసం జన జాగృతికి కృషి చేయాలి అని కొండయ్య వివరించారు.

### ఖమ్మం వరద బాదితులకు బిజెపి నాయకుల మొసలి కన్నీళ్ళు కాదు...

# కేంద్రం నుండి నిధులు యిప్పించండి...

- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం వరద బాదితులను ఆదుకోవడంలో బిజెపి నాయకుల మొసలి కన్నీళ్ళు కాదు. ముందు కేంద్రం నుండి నిధులు యిప్పించి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. జిల్లాలో ఆగస్టు 30, 31 తేదీలలో వచ్చిన మున్నేరు, ఆకేరు, బుగ్గవాగు, పాలేరు వరదల వలన 22 వేల కుటుంబాలు సర్వం కోల్పోయారు. ఖమ్మం నగరంలో, పరిసర ప్రాంతాల్లో 10 వేల కుటుంబాలు నీటి మునిగాయి. కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపిలు, కేంద్ర ప్రభుత్వ అధికార బృందాలు పర్యటనలు చేశారు. ఆదుకుంటామంటూ ఓదార్పు మాటలు చెప్పారు. ఇప్పటికి వరకు పైసా సహాయం అందించ



లేదు. రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసి 11500 కోట్లు సహాయం కోరితే, 140 కోట్లు ఇచ్చి బిచ్చం చేసినట్లుగా వేసి చేతులు దులుపుకున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం మిగతా 2లో..

### లక్ష్మీ నగరం ఏకలవ్య పాఠశాలను సందర్శించిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ చైతన్య



3

## మధిరలో ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయానికి మోక్షం ఎప్పుడో?

- ఓసారి అన్యాక్రాంతం మళ్ళీ ఏం జరుగునో
- అధికారులనిర్లక్ష్యానికి గురైన ఎక్సైజ్ శాఖ కార్యాలయం, రోజులు గడుస్తున్న ప్రారంభోత్సవానికి నోచుకోలేదు





2

### ఖమ్మం వరద బాదితులకు బిజెపి నాయకుల మొసలి కన్నీళ్ళు కాదు...

# కేంద్రం నుండి నిధులు యిప్పించండి...

(మొదటిపేజీ తరువాయి..)

ఖమ్మం, తెలంగాణ పట్ల వివక్ష చూపించిందన్నారు. బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఖమ్మం వరద బాధితులకు సహాయం అందించటం లేదని మాట్లాడటం విడ్డూరమని అన్నారు. ఈటల రాజేందర్ కు ఖమ్మం జిల్లా ప్రజలపట్ల సానుభూతి, ప్రేమ ఉంటే కుటుంబానికి 3లక్షల కనీస సహాయం అందించి, మాది కపట ప్రేమకాదని నిరూపించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సవాల్ విసిరారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం బాదిత ప్రజలకు సహాయం చేయటంలో కూడా కుటిల రాజకీయలకు పాల్పడుతుందని ఆయన విమర్శించారు. సోల్లు కబుర్లు, మొసలి కన్నీళ్ళు ఆపి ఖమ్మం బాధిత ప్రజలకు సహయం అందించండని డిమాండ్ చేశారు.

## జిల్లాస్థాయి క్రీడలలో ప్రతిభ చాటిన భరత్ విద్యార్థులు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** మధిర పట్టణానికి చెందిన భరత్ విద్యా సంస్థల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించినట్లు విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధిర మండల స్థాయి,జోనల్ స్థాయి పోటీలలో ప్రతిభ చాటి జిల్లా స్థాయిలో సైతం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తల్లపురెడ్డి రమ్య,బాజినేని చంద్రిక,వేమిరెడ్డి లాస్య లను శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో అభినందించి గోల్డ్ మెడల్స్, మేమంటోలని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ కోటేశ్వరరావు,ఉమా,డీన్ రవీందర్ రెడ్డి,స్రవంతి,పీఈటీ లు నీలిమ,రవి,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

# మధిరలో ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయానికి మోక్షం ఎప్పుడో?

- ఓసారి అన్యాక్రాంతం మళ్ళీ ఏం జరుగునో.
- అధికారులనిర్లక్ష్యానికి గురైన ఎక్సైజ్ శాఖ కార్యాలయం, రోజులు గడుస్తున్న ప్రారంభోత్సవానికి నోచుకోలేదు





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మెయిన్ రోడ్ లో ఉన్న ప్రొహిబిషన్ %ఽ% ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయం గత కొంతకాలంగా నిర్మాణాలు పూర్తి చేసుకొని అరాకొర నిర్మాణ పనులు పెండింగ్లో ఉన్న వాటిని పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారు సంబంధిత అధికారులు. గతంలో ఈ స్థలం అన్యాక్రాంతానికి గురి అయింది. దేవుడు వరం ఇచ్చిన పూజారి అడ్డుపడ్డట్టు నిర్మాణాలు దాదాపుగా పూర్తయిన కూడా మరి దేనికోసం ఎక్సైజ్ కార్యాలయం ప్రారంభించలేదని దీని గల కారణాలు ఎవరికీ అర్థం అవే పరిస్థితి లేదు. నెలనెలా ఎక్సేంజ్ శాఖ కార్యాలయానికి అద్దె చెల్లిస్తూ ఒక ప్రైవేట్ బిల్డింగ్లో వారి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారుకి ఎక్సెల్ శాఖ వారు. బిల్డింగ్ నిర్మాణం జరిగి కూడా అద్దె బిల్డింగ్ లో ఎక్సైజ్ శాఖ కార్యకలాపాలు నిర్వహిస్తూ ప్రైవేట్ వ్యక్తులకు అద్దె చెల్లిస్తూ ప్రజాధనాన్ని వృధా చేస్తూ పోతుంది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శాసనసభ్యులుగా ఉన్న మధిర నియోజకవర్గంలో ఇంకా మరికొన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభోత్సవాలకు నోచుకోలేదు ఎప్పటికైనా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కలగజేసుకుని నిర్మాణాలు పూర్తయి ఇంకా ప్రారంభోత్సవాలకు నోచుకోని కార్యాలయాలను గుర్తించి వెంటనే ప్రజల సౌకర్యార్థం వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మధిర నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు.

## గంజాయి తాగిన, అమ్మిన ఎన్డిపి ఎస్ కేసు నమోదు చేసి సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేస్తాం : పట్టణ ఎస్ఐ సంధ్య



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** ఎన్ డిపిఎస్ కేసులలో పాత నేరస్తులను శుక్రవారం మధిర టౌన్ స్టేషన్ కు పిలిపించారు. గాంజాయి తాగినట్టు గాని అమ్మినట్టు గాని తెలిస్తే ఎన్ డి పి ఎస్ కేసు నమోదు చేసి సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందని పాత నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## కాంగ్రెస్ పాలనలో కూడా భూ నిర్వాసితులకు

# అందని న్యాయమైన నష్టపరిహారం

- ఆదివాసి ప్రజాసంఘాల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు కొమరం దామోదర్ రావు



**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 18 దుమ్ముగూడెం :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి 10నెలలు పూర్తి కావస్తున్నా నేటికి సీతమ్మ సాగర్ ప్రాజెక్టు లో భూములు కోల్పోతున్న రైతాంగానికి నష్టం పరిహారం పెంపు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎటువంటి హామీ ఇవ్వక పోవటం దురదృష్టమని, ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక గౌరవం అధ్యక్షులు కొమరం దామోదర రావు విచారం వ్యక్తం చేశారు..గత ప్రభుత్వం. ఏజెన్సీ ప్రాంతాల్లో భూసేకరణ విషయం లో రాజ్యాంగ ఉల్లంఘన చేసి రైతాంగాన్ని, అధికారులతో మభ్యపెట్టించి, ఎకరానికి కేవల 8 లక్షల రూపాయలు మాత్రమే కంటితుడుపుగా పరిహారం అందజేసిందని అది కూడా కొంత మంది కే అందించిందని అన్నారు. రాజ్యాంగం ద్వారా కల్పించబడ్డ పీసా గ్రామ సభలు కానీ,పీసా చట్టాన్ని పరిగణలోకి తీసుకోకుండా గత ప్రభుత్వం చట్టాలను తుంగలోకి తొక్కిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ విధానాల్ని అనుసరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే న్యాయమైన నచ్చ పరిహారం అందుతుందనే ముఖ్యమంత్రి గారిపై నమ్మకం పెట్టు కున్న 3వేల రైతుకుటుంబాలు, బజారున పడిపోతున్నాయని వాపోయారు. .మార్చి11న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి మణుగూరు లో జరిగిన సభలో మెమొరాండం ఇచ్చి రైతాంగ భాధలు విన్నవించాము సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ భూ నిర్వాసిత రైతాంగానికి ఎకరాకు 20లక్షల నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారని, అయినప్పటికీ ప్రభుత్వం మారినా రైతులు భాధలు తీరటం లేదని విమర్శించారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా రైతు నెత్తిమీద చెయ్యి వేసి కిందికి తొక్కలనుకునే ప్రభుత్వాలే కానీ రైతులకు న్యాయం చేద్దామన్న ప్రభుత్వాలు కాదని ప్రస్తుత ఈ ప్రభుత్వం కూడా నిరూపించుకుందని అన్నారు. కొంతమంది అధికారులు గిరిజన ప్రాంతాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుతామని,రాజకీయ నాయకుల వలే ప్రకటిస్తున్నారు.ఆప్రాంతాల్లో పురాతన దేవాలయం కానీ పురావస్తు శాఖకు దొరికిన శిలాజాలు కానీ లేవు.ఎలా పర్యాటక కేంద్రంగా మలుస్తారు. ఆదివాసీ చట్టాలను తుంగలో తొక్కి దానికి ఇదో ప్రయత్నం.ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి పేరిట గిరిజన హక్కుల ను కాలరాయటం జరుగుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఇటువంటి చర్యలు ఆపి ఆదివాసీల జీవన ప్రమాణాలు,ఉన్నత విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# లక్ష్మీ నగరం ఏకలవ్య పాఠశాలను సందర్శించిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ చైతన్య



**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 18 దుమ్ముగూడెం :** లక్ష్మీనగరం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను శుక్రవారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చైతన్య సందర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం నారాయణరావుపేట గ్రామాన్ని సందర్శించిన సందర్భంలో ఏకలవ్య మోడల్ పాఠశాలలో తమ పిల్లలు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారని రక్షిత త్రాగునీరు లేక కలుషిత నీరునే సేవిస్తున్నారని విద్యార్థుల ఆరోగ్యం పట్ల పాఠశాల యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వంటగది, డార్మెటరీస్, విద్యార్థులకు చికిత్స అందించే గది, టాయిలెట్స్ ను హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల స్టాఫ్ తో విద్యార్థినీ విద్యార్థుల తో మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పరిశుభ్రమైన తాజా ఆహారం, నీరు మాత్రమే స్వీకరించాలని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులలో తరచూ డిహైడ్రేషన్ వస్తుందని. తెలుసుకున్న ఆయన రోజుకి సుమారు నాలుగు నుంచి ఐదు లీటర్ల నీరు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యపరమైన ఏ సమస్య వచ్చినా వెంటనే పాఠశాల ఏఎన్ఎంకి తెలియచేసి దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హాస్టల్ సిబ్బందికి హాస్టల్ పరిసరాల్లో నీరు ఎక్కడా నిలువ లేకుండా చూడాలని శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పుల్లారెడ్డి, సూపర్వైజర్ ఈశ్వరమ్మ ఏఎన్ఎం దుర్గా దేవి, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నున్నా నారాయణ ఆశయ సాధన కొరకు కృషి చేయాలి..

- **సిపిఎం అధ్వర్యంలో ఘనంగా నారాయణ 9వ వర్ధంతి..**



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** సిపియం సినియర్ నాయకులు నున్నా నారాయణ ఆశయాలను కొనసాగించేందుకు పార్టీ శ్రేణులు కంకణబద్దులై పని చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కోరారు. స్ధానిక మంగపతిరావు భవనంలో నున్నా నారాయణ 9వ వర్ధంతి ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత వర్గంలో జన్మించిన నారాయణ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంతంలో బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని చెప్పారు. తుది శ్వాస వరకూ నమ్ముకున్న ఎర్రజెండాను వీడలేదని చెప్పారు. సిద్దాంత నిబద్ధత కలిగిన నారాయణ ఆశయాల ను సాధించేందుకు అణగారిన వర్గాల ప్రజలకు అండగా పోరాటాలు చేయడమే నారాయణ కు మనం ఇచ్చే నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా నాయకులు, బి.హరి,మండల నాయకులు జి.రాజా రావు, కె.ఈశ్వర్ లింగం, ఎ.వీరాస్వామి, ఐ.గోవింద్,ఎ.సత్యవతి, యం.నాగమణి, టి.రమా, సిహెచ్.ఎల్లయ్య, బి.ఉపేందర్ రెడ్డి,బి.లోకేశ్వరావు, జి.శ్రీను,మౌలానా,సిహెచ్. మౌనిక,కై.బాబు, రామకృష్ణ,ఎస్. నాగరాజు తదితరులు ఉన్నారు.

## శ్రీ వేట వెంకటేశ్వర స్వామి వారి సేవలో పరుచూరి కుటుంబరావు దంపతులకు



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** గార్ల మండలంలోని మర్రిగూడెం గ్రామంలోని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేట వెంకటేశ్వర స్వామి వారి సేవలో గార్ల పట్టణానికి చెందిన ప్రముఖులు పరుచూరి కుటుంబరావు, కనక మహాలక్ష్మి దంపతులు స్వామివారి సేవలో తరిస్తున్నారు గతంలో శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఆలయ సమీపంలో భక్తుల సౌకర్యార్థం ఒక కళ్యాణ మండపాన్ని సొంత ఖర్చులతో నిర్మించారు, ఇప్పుడు బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారికి ఒక లక్ష 50 వేల రూపాయల విలువ గల హారాన్ని భక్తితో సమర్పించుకున్నారు ఈ సందర్భంగా పరుచూరి కుటుంబరావు కనకమహాలక్ష్మి దంపతులు మాట్లాడుతూ శ్రీవారికి కళ్యాణ మండపం హారం సమర్పించడం మా పూర్వ జన్మ సుకృతమని శ్రీవారు మాకు ఈ అవకాశం కల్పించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు...